# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 07

సంచిక : 11

## నేపథ్యం:
## సద్గురు దర్శనము - దారిద్ర్య తాప నివారణము

చైత్ర పౌర్ణమి

23-April, 2024

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ ఈ సత్సంగం లో శ్రీ మాష్టారు రచించిన "టిబెట్ యోగి మిలరేపా" పుస్తకము ముందుమాట చదువుతూ "ఎట్టి అసంతృప్తి లేకుండా జీవించాలని అందరు తలచినా, ఆ మార్గము సూక్ష్మము" అని చెబుతూనే "సులభతరం చేసి చూపిన మహాత్ముల ఆచరణను" సూచిస్తారు. |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

తాపత్రయాగ్నితప్తానం అశాంతప్రాణినాం భువి|
గురురేవ పరా గంగా తస్మై శ్రీ గురవే నమః||

మూడు రకాల తాపముల (శరీరము, ప్రాణులు, దైవికము) అగ్ని నుంచి ఉపశమనము కలిగించే (పరా) గంగా నది వంటి ఆ గురువునకు నా నమస్కారములు.

## విషయ సూచిక



| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 9 |
| 3 | సార్ సత్సంగం ( డైరీ విషయాలు) | 16 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు | 19 |
| 5 | సార్ సత్సంగం | 27 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 30 |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి





సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

## సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం

**లే లెమ్ము శ్రీ వెంకయ్య స్వామి దర్శన మీయుమా**
**దారిద్ర్య రోగ తాపము నుండి మము కాపాడుమా**

ఉదయ ఆరతిలోని మొదటి చరణాలలో "అనంతమైన నీ పద సేవను కోరితినో దేవా!", "నీ చరణాలలో కొద్దిగా స్థానము నీయుమా దేవా !" అని కోరాము. "ఆ భావమునే హృదయంలో నిలపు" మని ప్రార్థించాము. అలా మొదటి ప్రార్థనలో ఒక ప్రత్యేక లక్ష్యము - ధ్యేయము సద్గురునికి నివేదించు కున్నాము. "లే లెమ్ము శ్రీ వెంకయ్య స్వామి దర్శన మీయుమా - దారిద్ర్యరోగ తాపము నుండి మము కాపాడుమా" అను పై చరణాలు ఆ లక్ష్యం యొక్క విలువను, ఆ లక్ష్యం నుండి సడలడం వల్ల జరిగే అనర్థాన్ని తెలుపుతున్నాయి.

"ఉన్నదానితో అసంతృప్తి - లేని దేనికోసమో తపన", ఇది నిరంతరం మన సామాన్య మానవ జీవితం అనుభవం అని "శ్రీ సాయి లీలామృతం" లో సత్సంగము - భజన అధ్యాయంలో శ్రీ మాష్టారు చెబుతారు. అట్టి అసంతృప్తి కి సమాధానమే "వివేకము - సరైన అవగాహన", "వైరాగ్యము - కావాలి అనే భ్రమ (రాగము) లేకుండుట" అని చెబుతారు. దానిని సాధించే మార్గంగా సద్గురు దర్శనము, సాంగత్యము, సత్సంగము అని తెలుపుతారు. అనగా



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

"సద్గురు (వెంకయ్య స్వామి) దర్శనం", "దారిద్ర్య తాపము (అసంతృప్తి)", నివారణకు మార్గము అని చెబుతున్నారు.

ఈ దారిద్య రోగం మనకు వివిధ పరిస్థితులలో, వివిధ స్థాయిలలో అనుభవం అవుతుంది. మనకు కనీస అవసరాలు తీరనప్పుడు, అనగా అనారోగ్యము, కనీస అవసరాలకు తగ్గ ఆర్థిక సంపద లేకుండటం, మన పరిస్థితులలో కలహాలు, ఇబ్బందులు వల్ల, నిత్యం చికాకులు, మన జీవనం లో కలిగిన అసంతృప్తి - దారిద్ర్యము ను, సద్గురువు అనే వెలుగు పరిచయం వల్ల, సద్గురు స్మరణ వల్ల, చరిత్ర పారాయణ వల్ల బయటపడడం, నివారణ కావడం ఎందరి జీవితానుభవాలలోనో కనబడుతుంది, తెలుస్తుంది. ఇంచుమించు ప్రతి ఆస్తికులకు ఇది అనుభవైక వైద్యమే !


అయితే మనలో ఎక్కువమంది బాధపడేది "భావ దారిద్ర్యము - (భావ)దారిద్ర్య తాపము" వల్ల. "ఎన్ని ఉన్నా సరే, ఉన్నదానితో అసంతృప్తి - లేని దేనికోసమో తపన", "కొత్త పరిస్థితుల వల్ల కొత్త కొత్త అవసరాలు, ఇష్టాలు ఏర్పడి, ఏ ఒక్కటి సమకూడకున్నా - అప్పటి వరకు ఎన్నో సమకూడిన ఆనందం కూడా మటుమాయం అవుతుంది." అని శ్రీ మాస్టారు సాయి ప్రబోధామృతంలో చెప్పిన భావదారిద్ర్యం ఇంచుమించు మనందరినీ (నిరంతరం) పీడిస్తూ ఉంటుంది. బుద్ధుడు దీనినే "దుఃఖము" అని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

నిర్వచించాడు అని శ్రీ మాస్టారు ప్రవచనాలలో చెబుతారు. అయితే ఈ భావదారిద్ర్యనికి మందు ఏమిటి?


అంటే మరల "సద్గురు దర్శనమే !" అంటున్నారు. "నిరంతరం మనను కనిపెట్టి, మనలో సర్వ క్రియలను నడుపుతూ, గాఢ నిద్రలో తృప్తి - శాంతిగా అనుభవమయ్యే అంతర్యామి, అత్మస్థుడు అయిన సద్గురుస్థితి హృదయగతం కాకపోవటం, అట్టి సద్గురుని నిరంతరం గుర్తించక పోవడమే మన అసంతృప్తికి కారణం" అని మాస్టారు రచనలు తెలుపుతాయి. "ఎన్ని నెరవేరినా కలిగే ఆనందం, తృప్తి - శాంతి తాత్కాలికమే!" అనేది మన అందరి అనుభవము. "మనలోని ఆలోచన ప్రవాహానికి ఆనకట్ట వేస్తే, మనలోని తృప్తి - శాంతి అనుభవము అవుతాయి", "మనలోని తృప్తి - శాంతి అనుభవమయ్యే సరైన మార్గం ఒకటి ఉందని తెలియబడడం సద్గురుస్పర్శ, మహాత్ముల చరిత్ర పఠనం, వారి బోధల మననం, ద్వారానే సాధ్యం", అనే మార్గదర్శకత్వం శ్రీ మాస్టారు, శ్రీ సార్ రచనలలో అందుతుంది. శ్వాస (రూపక సద్గురుని) గమనిక, భావ పూర్వక నామ స్మరణము, ధ్యానము మొ || ఆచరణ ఇట్టి సద్గురు దర్శనానికి మార్గముగా చెబుతారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

కానీ ఇట్టి అవగాహన తాత్కాలికంగా కలిగినా తరచూ మన ఇష్టా ఇష్టాలకు, మన అభిప్రాయాలకు భిన్నంగా, మనము - ఇతరులు నడుచుకున్నప్పుడు, పరిస్థితులు మనము ఊహించిన దానికి భిన్నంగా జరిగినప్పుడు, మనకు మన పట్ల - ఇతరుల పట్ల - పరిస్థితుల పట్ల కలిగే ఆలోచనల సంపుటి: "ఇలా చేసి ఉండవలసినది", "వీళ్ళు ఇలా చేసి ఉండకూడదు", "ఇలా అయితే బాగుండేది", "దీనివల్ల మొత్తం చెడిపోయింది" ఇలా బలంగా మనకు పడే భావ సంచలనాలు, మరో స్థాయి భావదారిద్ర్యం. అట్టి దారిద్ర్యతాప ఉపశమనానికి మందు భగవంతుని తత్త్వము, "నేను అని మనకు అనుభవం అయ్యే నేను"కు, "నిజమైన సర్వగతమైన నేను" కు గల భేదము, సృష్టితత్త్వము తెలియడము. అంటే "సద్గురుని నిజరూప దర్శనం" వల్లనే అనేది శ్రీ మాస్టారు రచనలో విరివిగా తెలుపుతారు.


"ఋణానుబంధాన్ని విశ్వసించి గుర్తుంచుకో ! ఏ ప్రాణిని తోలి వేయవద్దు" "అంతా భగవంతుడే! అంతా ఆయన సంకల్పం వల్లనే జరుగుతోంది! మన రూపంతో సహా అన్ని రూపాలు ఆయనే అని గుర్తించడమే పరమావధి. దీనికి వ్యతిరేకమైన భావం అజ్ఞానం. మాయ వల్ల కలిగినా అది పాపంగా పరిగణించబడుతుంది", "మనం(అందరం) స్వాతంత్ర్యం లేని దాని సహస్రాంశ భాగాలు. స్వతంత్రించి మన వద్ద


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టార్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఉండటం కానీ, ఉండలేకపోవడం కానీ చేయలేరు", "కానీ వీరందరూ ఎందులో భాగమో దాని సాంగత్యం గుర్తిస్తే సంతోషం రూపంగా, లేకుంటే దుఃఖం దిగులు భయాల రూపంలో కాపాడుతాయి" మొదలగు ధ్యానయోగసర్వస్వంలోని వాక్యాలు సద్గురువు, సృష్టి పట్ల మాస్టారు చూపిన వెలుగు "సద్గురుని నిజరూప దర్శనానికి" మార్గములు. అది అనుసరించడం ద్వారా ఆ సద్గురు స్పర్శ ద్వారా మనము ఇట్టి దారిద్ర్య తాపము నుండి దూరమయి సద్గురుని అంతర్యామిగా, విశ్వవిభునిగా గుర్తిస్తూ, అట్టి సద్గురు విశ్వవిభువిలాసంగా ఈ విశ్వాన్ని, ఈ సృష్టిని గమనిస్తూ మన జీవనంలో దర్శించడమే భావదారిద్ర్య తాపోపశమనము చేసే సద్గురు దర్శనము.

దారిద్ర్య రోగ నివారణకు మార్గము అవగతమై, ఇలా విశేష ప్రయత్నం చేయాలనే ధ్యేయం - లక్ష్యం కలవారు ధీరులు - "కశ్చిత్ ధీరః", "వారు ఓదార్ప బడుదురు", "Kingdom of Heaven is at Hand" అన్న అనుభవం వారికి సద్గురు కృప, సద్గురు ప్రసాదమైన దివ్యానుభవాల వల్ల కలుగుతుంది. "ఒంటిదూలపు ఇంటి వలె సద్గురు ఆధారము తప్ప (ఇతరులు ఆధారముగా) భావన లేనప్పుడు, సద్గురు దర్శనము నిజంగా జరిగినట్లు, దారిద్ర్యతాపము సమసినట్లు అని శ్రీ మాస్టారు, సార్ వంటి మహాత్ములు ఆచరణ - అనుభవము తెలుపుతాయి.


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సద్గురు దర్శనాభిలాషితో నిత్య అభ్యాసంగా ఈ మార్పుకు “కాలం - మనసు” తప్పక సమర్పించడం, హారతి, పారాయణ వంటి సద్గురు స్మరణతో అ సద్గురువు మనకి ప్రసాదించిన అనుభవములు - అవగాహన విస్తృతం చేసుకుంటూ, నిర్ణీత కాల సమర్పణ, దర్శనం నుండి - నిరంతర స్మరణ వైపు, నిరంతర సద్గురు దర్శనం వైపు, లక్ష్యసాధనతో అడుగులు వేయడం మార్గము. అట్టి పధంలో దారిద్ర్యరోగ తాపము వల్ల కలిగిన అవరోధాలను సద్గురునికి నివేదించుకుంటూ వారి స్మరణ - కృపతో వారి ప్రసాదమైన అనుభవాలను మననం చేసుకొంటూ, శరణాగతితో సాగితే, సద్గురు నిజతత్వ అనుభూతి - దర్శనము కలిగి, దారిద్ర్య ధ్వంసం జరుగుతుంది అని వారు తెలిపినట్లు, ఆ మార్గంలో మనందరినీ నడపమని ప్రార్థన.

## భక్తుల అనుభవాలు

**శేషు కృష్ణ, చెన్నై శ్రీ సార్ సన్నిధి గూర్చి తన అనుభవం ఇలా చెపుతున్నారు:**

మా కోసం కన్నతల్లి వలె గొలగమూడి లో వేచి చూస్తూ మమ్మల్ని చూస్తేనే ఎంతో ప్రేమతో సంతోషంతో పలకరించే ఆ మహనీయ మూర్తి శ్రీ సుబ్బరామయ్య సార్ పాదపద్మములకు సాష్టాంగ నమస్కారములు.


ఒకసారి నేను గొలగమూడికి హారతి సమయంలో చేరుకున్నాను కానీ ప్రయాణ బడలిక వలన హారతిలో నిద్రపోయాను. శ్రీ సార్, నేను,


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఇంకొకతను మాత్రమే ఉన్నాము. హారతి అయిపోయేసరికి ఒక భక్తురాలు వచ్చారు. వాళ్ళు శ్రీ సార్ కు బాగా సుపరిచితులు. హారతి ముగిశాక శ్రీ సార్ వచ్చిన భక్తురాలితో చెబుతూ శ్రీ భరద్వాజ మాస్టర్ గారు శ్రీరాముని కన్నా గొప్పవారు, ఎంతో దయగలవారు, శ్రీరాముడు కన్నా ధర్మాత్ములు అనేసరికి నాకు మెలకువ వచ్చింది. ఎన్నో అద్భుత విషయాలు బోధించారు ఆ సందర్భంగా.

శ్రీ సార్ ప్రేమ స్వరూపుడు. ఆయన చూపించే ప్రేమను మాటల్లో వర్ణించలేము. మాకు ఏదైనా సమస్య శ్రీ సార్ కి చెబితే ఆ సమస్య తీరేవరకు మా కన్నా సార్ ఎక్కువ శ్రద్ధ తీసుకునేవారు. శ్రీ ఆంజనేయ స్వామివారికి శ్రీరాముడి యందు, బృందావన గోపికలకు శ్రీకృష్ణ పరమాత్మ యందు గల భక్తి, ప్రేమ శ్రీ సార్ భరద్వాజ మాస్టర్ గారు యందు చూపించేవారు.

శ్రీ ఆంజనేయ స్వామి శ్రీరాముని దర్శించగానే ఋష్యమూక పర్వతం మీద పూర్తిగా శ్రీరామునికి నిర్హేతుకంగా శరణాగతి చెందారు. అలాగే శ్రీ సుబ్బరామయ్య సార్ శ్రీ మాస్టారు గారిని దర్శించగానే ఆయనకు పూర్తిగా శరణాగతి చెందారు. శ్రీ మాస్టారు గారు శ్రీ సార్ తో ఎంతో ప్రేమగా ఉండేవారు. శ్రీ సార్ ను మాస్టర్ గారు చూడగానే ఒక చిన్న చిరునవ్వు నవ్వేవారు అని శ్రీ సార్ చెప్పేవారు.

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

భగవాన్ రమణులు భక్తునికి చిత్రకూట్ లో శ్రీ ఆంజనేయ స్వామి వారు శ్రీమద్రామాయణం చెప్పేటప్పుడు ఎంతో తన్మయంగా ఆనందభాష్పాలతో చెప్పేవారట. అది వింటూ ఉన్న భక్తునికి ఆ చెప్పే విధానం సాక్షాత్ ఆ సంఘటన అక్కడ చూసినట్లుగా చెప్పేవారట. అలాగే శ్రీ సార్ శ్రీ మాస్టారు గారి గురించి చెప్పేటప్పుడు ఎంతో ఉత్సాహంతో, ఆనందంతో మా మనస్సులు తన్మయత్వం చెందేలా విశదీకరించేవారు.

భగవత్ స్వరూపమైన ప్రకృతి శ్రీ మాస్టర్, సార్ గారిని ఎలా కలిపిందో చూస్తే చాలా చిత్రంగా ఉంటుంది. సభలో ఇప్పుడు శ్రీ మాస్టర్ గారు ప్రవచిస్తారు అని చెబుతున్నారట శ్రీ సార్ వెళ్లేసరికి. అప్పుడు శ్రీ మాస్టారు వేదిక మీదకు వస్తున్నారు అంత గడ్డం వేసుకొని అని శ్రీ సార్ చెప్పేవారు. శ్రీ మాస్టర్ గారి గురించి చెప్పేటప్పుడు శ్రీ సార్ ఎంత సేపు అయినా విసుగు చెందేవారు కాదు. శ్రీమద్రామాయణంలో ఒక్క శ్రీ ఆంజనేయ స్వామి వారు ఏ ప్రయోజనం ఆశించకుండా శ్రీరామ కార్య యజ్ఞంలో నిమగ్నం అయ్యారు. అలాగే శ్రీ సార్ కూడా శ్రీ మాస్టర్ గారికి శ్రీ మాస్టారు గారిని అలానే సేవించారు. శ్రీ రామ ఆజ్ఞ ప్రకారం ఆయన యొక్క ఆశీస్సులతో శత యోజనాల సముద్రాన్ని ఒకే అంగతో ఆయన యొక్క నామస్మరణతో లంఘించారు. శ్రీ సార్ మాస్టారు గారు అనుజ్ఞతో



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

గొలగమూడి లో నివసిస్తూ భక్తులకు, జిజ్ఞాసవులకు, ఆర్తులకు, అర్థార్థులకు ఎప్పుడు అందుబాటులో ఉండేవారు.

శ్రీరాముడు వైకుంఠానికి వెళ్లేటప్పుడు తనతో పాటు ఎంతోమందిని సరయు నదిలో మునక వేయించి వైకుంఠానికి తీసుకువెళ్లారు ఒక ఇద్దరిని తప్ప. వాళ్లలో ఒకరు శ్రీ ఆంజనేయ స్వామివారు. ఎందుకంటే శ్రీరామ కథను అందరికీ బోధించడానికి అది వింటూ శ్రీ ఆంజనేయస్వామి వారు ఆనందపరశం చెందేవారు. అలాగే శ్రీ సార్ శ్రీ మాస్టర్ గారి గురించి చెప్పడానికే ఈ భూమి మీద నిరంతరం ఉంటారని నా యొక్క నమ్మకం!

ఓం నారాయణ - ఆది నారాయణ

ఓం నారాయణ ఆదినారాయణ

స్వామి దర్శనము - దారిద్ర్య తాప నివారణము

**మదన్ కుమార్ - సూళ్లూరుపేట** : శ్రీ స్వామి వారికి శరణాగతి అయ్యే పరిస్థితులు కల్పించడం


నాకు మార్చి నెలాఖరు నుంచి రెండు వారాలపాటు వడదెబ్బతో కూడిన వైరల్ జ్వరం వచ్చింది. మానసికంగా, శారీరకంగా చాలా ఇబ్బంది పడ్డాను. ఏమీ తోచని పరిస్థితి, మన కర్మనీ శ్రీ స్వామి ఇలా క్షాళన చేస్తున్నాడని భావరూపంలో అనుకుంటున్నానే గాని మనసు మాత్రం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

స్థిమితాన్ని కోల్పోయింది. నిద్ర సరిగా పట్టడం లేదు, ఏమి చేయాలన్న ఎటువంటి ఆసక్తి గాని, శక్తి గాని ఉండట్లేదు. మూడు వారాలపాటు అటు ఆఫీసులోనూ, ఇటు ఇంట్లో పనులన్నీ పెండింగ్లో ఉండడం వలన ఒత్తిడి ఇంకా పెరిగింది.

ప్రతిరోజు నన్ను నేను మెరుగుపరుచుకోవటానికి ఎంతో ప్రయత్నం చేస్తున్నాను కానీ నావల్ల ఏమాత్రం కావట్లేదు ఇంక నా ప్రయత్నాలు చాలు అనిపించింది. నా ప్రయత్నం వలన ఏమీ జరగడం లేదు అని తోచింది. శ్రీ సుబ్బరామయ్య మాస్టారికి శ్రీ రోశి రెడ్డి తాత చెప్పిన ప్రార్థనా మార్గం గుర్తొచ్చింది. అప్పటివరకు ఏ అనుభవం ఎదురవుతున్న (ముఖ్యంగా అనారోగ్యం గురించి) నా బుద్ధితో యోచించి ఇది ఎందుకు ఇలా జరిగింది? అలా ఎందుకు జరగలేదు? ఇలా ఎన్నో కోణాలలో ఆలోచించి, సమన్వయం చేసుకోలేక, అసలే శారీరకంగా బాగలేక, మానసిక క్షోభ అనుభవిస్తు తీవ్ర నైరాశ్యంలో ఉన్న నాకు శ్రీ రోశి రెడ్డి తాత ప్రార్థన గొప్ప వెలుగుగా దర్శనమిచ్చింది.


తాత ఇలా చెప్పేవారు, శ్రీ స్వామి వారి మాటలను (ఆయనిచ్చే అనుభవాలను) అర్థం చేసుకోవడం చాలా కష్టం, ఒకవేళ అర్థమైనా ఆచరించడం ఇంకా కష్టం, కావున తండ్రి నీవే నా హృదయంలో ఉండి నేనేమి మాట్లాడాలో, ఏమి చేయాలో, ఎటువంటి అనుభవాలు పొందాలో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అన్ని నీ ఇష్టానుసారం నడిపించు అని ఆయనకు శరణాగతి చెందడమే ఉత్తమం.

అప్పటివరకి ప్రతిక్షణం తర్వాత ఏం చేయాలి? ఏమి చేస్తే ఎంత ఉపయోగం, నాకెంత మేలు, ఇతరులకెంత మేలు వంటి ఆలోచనలతో ఉండే నేను, అదే విధంగా ఏవేవో (నా దృష్టిలో గొప్ప భావాలు) ఆలోచిస్తూ, ఏమీ ఆచరించకుండా, ఇంకా మానసికంగా కృంగిపోతున్న నాకు శ్రీ రోసిరెడ్డి తాత చెప్పిన ఉత్తమ ప్రార్ధన తప్ప వేరే దారి లేదనిపించింది.

అప్పుడు స్వామివారికి ఇలా చెప్పుకున్నాను.

స్వామి! నేను ఎన్నో విషయాలు గురించి, పనులు గురించి ఇలా చేయాలి అలా చేయాలనుకుంటాను కానీ ఏమి చేయలేను. ఈ క్షణం నుంచి నా మాట, నా ఆలోచన, నా అనుభవాలు, నేను ఇతరులతో ఉండే తీరు, అన్ని నీవు ఎలా ఆడిస్తే అలానే జరుగుతాయి అని మరలా గట్టిగా నమ్ముతున్నాను. నా ఇష్టము కోరికతో ఎటువంటి సంబంధం లేదు. నాకు ఎటువంటి కర్తృత్వం కూడా వద్దు, అందరిని నియమించి నడిపిస్తున్నావు, నాలో ఉండి నన్ను ఎలా ఆడించాలో అలా ఆడిస్తున్నావు.


నన్ను ఈ భావ దారిద్రం నుంచి బయట వెయ్యి అని కూడా ప్రార్ధన చేయలేకపోయాను ఎందుకంటే అది కూడా ఒక కోరిక, ఇష్టము అనిపించింది. ఏమి చేసినా, ఎటువంటి పరిస్థితుల్లో ఉంచినా, ఏ అనుభవం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

యిచ్చినా, మంచైనా, చెడ్డైనా, ఇది కావాలి, అది వద్దు అనే భావన లేకుండా అన్ని నీ ప్రసాదాలే అన్న భావనతో నాలో ఉండి, నాకు ఆలోచనలు కూడా కలిగించేది నీవే! అన్న శరణాగతితో కూడిన (with Total acceptance and Total surrender) ప్రార్థన చేశాను.

శ్రీ స్వామి వారు అద్భుతమే చేశారు అనిపిస్తుంది, అప్పటివరకి నెల రోజులుగా పెండింగ్లో ఉన్న పనులన్నీ మూడు రోజుల్లో అయిపోయాయి. నన్ను శారీరకంగా మానసికంగా ఎంతో చక్కగా ఉంచుతున్నారు. ఆయన లీలలు ఊహాతీతం. ఏమి చేయలేను అన్న స్థితికి తీసుకెళ్లి, ఆయన పాదాలకు శరణు వేడినంతనే అంతా నా చేత మరలా చేయిస్తున్నారు. అంటే అక్కడ చేయలేనిది మనం కాదు, చేసేది కూడా మనం కాదు. మనలో ఉండి ఆయనే నడిపిస్తున్నాడు. ఇది మనం ఎప్పటికప్పుడు మరిచిపోతుంటాము మన మరుపు తీవ్రతను బట్టి మానసిక, శారీరక ఇబ్బందులు పెట్టి మనల్ని సక్రమంగా నడిపిస్తుంటాడు. ఆ తండ్రి యొక్క ప్రేమ, దయ అందరి మీద ఇలానే ఉంటుంది నాతో పాటు అందరం దాన్ని (మరుపు లేకుండా) గుర్తించుకొని తృప్తి, శాంతి పొందాలని కోరుకుంటున్నాను.


ఓం నారాయణ - ఆదినారాయణ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## సార్ సత్సంగం (భక్తుల డైరీ)

3-Sep-2005


- పూర్వ చెడ్డ కర్మ వల్ల మానసికంగా ఇబ్బంది, చికాకు వస్తుంటాయి. దానివల్ల స్వామి మీద మనసు లగ్నం కాదు. అప్పుడు చేయాల్సిన పని : స్వామికి ప్రతిరోజూ నిర్ణీత కాలం సమర్పించడం. స్వామి మనసుని ఆయన మీద ఆయన మీదకు లాక్కుంటాడు.
- ఆడమ్  అండ్ ఈవ్ లను వారి ఇష్టం వచ్చినట్లు ఉండమని చెప్పి కానీ ఫలాన్ని మాత్రం తినవద్దని చెప్పారు.  వారు దాని అతిక్రమించి పండ్లు తినేసరికి ముళ్ళు గుచ్చుకొని నొప్పి తెలిసింది. అంతవరకు ఎలా తిరిగినా ఏ నొప్పి లేని వారికి  భగవంతుని ఆజ్ఞను తప్పేసరికి నొప్పి తెలిసింది.  అందువల్ల పంచేంద్రియాలను జాగ్రత్త చేయాలి. తిండి మీద మనసు లేకుండా చేయాలి. మాస్టర్ గారికి అన్ని పదార్థాలు ఉన్నా రుచి తక్కువ పదార్థాలను ఎంచుకొని తినేవారు.
- మనం రూము తలుపు, గడియ ఎలా వేసి కుక్కల బారి నుండి దొంగల బారి నుండి ఎలా జాగరుకతో ఉంటామో ఆ విధంగా మన మనసును అంతకంటే ఎక్కువ జాగ్రత్తగా చూసుకోవాలి.
- రంగన్న బాబు గారి చరిత్ర చదువుతూ ఒక రెడ్డి అనే సాధకుడు ఎలా పతనమైనది చెప్పారు. తన సంకల్పం వల్ల మహిమలు చేయటం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

చేసేవాడు. ఇది భరద్వాజ మాస్టారు గ్రహించి చెప్తే తన ఉన్నతిని చూసి సహించలేకపోతున్నాడు అని అన్నాడు. తర్వాత ఉన్న కొద్దిపాటి సాధనా పోయింది. **రంగన్న బాబు గారిని ఎంతమంది అడిగినా రామున్ని అడిగి చెప్తాను అని చెప్పేవారు కానీ ఆయనగా ఏ సంకల్పము చేసేవారు కాదు.**

**8 Oct 2005**

- ఎవరూ లేని చోటుకి తిని రమ్మంటే ఆ శిష్యుడు తినకుండా వచ్చి దేవుడు లేని చోట కనబడలేదు అని చెప్పాడు.
- నామస్మరణ చేస్తున్నప్పుడు ఆయన యొక్క లీలలు అన్నింటిని మననం చేయాలి.
- పుణ్యం పెంచడానికి మార్గము సత్సంగము.
- పారాయణ చేస్తుంటే ఆయన యొక్క లీలలని మననం చేస్తున్నట్లు అవుతుంది.
- యాంత్రికము లాంచినప్రాయమైన పూజ మానాలి.
- ఆధ్యాత్మికతలో తొందర పనికిరాదు.
- కొత్తవి తగిలించుకోకుండా సాయిబాబాకు అన్ని చెప్పుకోవాలి మరియు అన్నీ సాయిబాబాకు వదిలేయాలి.

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**12-Feb-2005**

- గురువుని ఎలా సేవించాలి: ఇష్టము అయిష్టములను తొలగించుకోవడమే ముఖ్యం.
- Basics of Spiritual Life by Master E.K. ఈ గ్రంధం గురించి ప్రస్తావించారు.
- ఫలితం ఏమైనా బాధపడకుండా ఉండటమే ముఖ్య లక్ష్యం: మనది ఏదైనా నష్టపోయినా బాధపడకుండా ఉండటము. 10,000 పోయాయి అని బాధపడకుండా అదే నాలుగు సార్లు హాస్పిటల్ వెళ్లకుండా స్వామి అలా చేస్తున్నారు అని భావించాలి.
- స్వామి దగ్గరకు వస్తుంటే ముందర కష్టాలు అడ్డంకులు పెట్టి ఏదో తీవ్రంగా ఉండే కర్మను తీసేస్తారు.
- ఉదాహరణ: నాగేశ్వరావు మాస్టర్ గారు వాళ్ళ ఊరు నుంచి గొలగమూడికి కొత్తగా కొన్న బైక్ లో వస్తూ ఉంటే బైక్ కి ప్యాచ్ అయ్యి ఇబ్బంది కలిగింది అలా స్వామి ఆయన యొక్క కర్మను తీసేసారు.
- సావిత్రి దత్తుడు గురు చరిత్రలో వచ్చే ఈ యొక్క అధ్యాయంలో కూడా అందరూ ఎగైనెస్ట్ గా మాట్లాడుతారు ఒక స్వామి రూపంలో రుద్రాక్షలు పెట్టడం ఇవన్నీ జరుగుతున్న సావిత్రి శ్రీ గురుని దర్శనం తర్వాతనే మిగిలిన కార్యక్రమం అని చెప్పి దర్శిస్తే దత్తుని తిరిగి బ్రతికిస్తాడు.

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

24-06-2005 న సాయికి: మానవుని సమస్య, ఓరిమి; ఆట ఆడటం

OM

24-06-2005

Dear sai!


మానవుని సమస్య ఏమిటి? ఉన్నదానితో అసంతృప్తి లేనిదానికై తపన అంటారు శ్రీ మాస్టారు. నీవు వారం వారం 15 రోజులకు ఇక్కడకు రావాలంటావు. శ్రీ స్వామివారు మనకిచ్చిన సదవకాశం నీ అసంతృప్తి వలన సద్వినియోగం చేసుకోలేకుండా ఉన్నావు. ఈ ప్రపంచ వాసన లేకుండా నిన్ను I.I.T Campus శ్రీ స్వామివారు నీకు ఒక పని అప్పగించి చేయమంటే, అది కాదు నేను గొలగమూడి లో ఉంటాను, వారం వారం వస్తాను అనడం, ఉన్నదానితో అసంతృప్తి లేని దానికై తపన అనే మానవుని సమస్యను నీవు వదలలేదు. ఆధ్యాత్మికత అంటే గురువు మాటను implicit obedience గా ఆచరించడం అనేది నీ ఆచరణలో వచ్చేంతవరకు శ్రీ స్వామివారి కృప మనం సంపూర్ణంగా పొందలేము. ఎర్రిస్వామి, తిక్క స్వాముల కథ మర్చిపోయావు. తిక్క స్వామి ఎంత గొప్పవాడో! గురువు మాటకు ఎదురు ఒక్క మాట చెప్పకుండా వెళ్ళిపోయాడు. రోశిరెడ్డి కూడా తిక్కస్వామి లాంటి మహనీయుడే.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఇక్కడుంటే నాకు ఎన్ని బాధలు ఉన్నాయో మీకు తెలుసా? ఎప్పుడూ ఏకాంతంగా కూర్చోనివ్వరు. ఎవరో ఒకరు వస్తారు. ఇంటిలో వారు ఎప్పుడు అక్షింతలు వేస్తుంటారు. ఎందుకు? వాళ్ళను గురించి నేను పట్టించుకోనట. పుస్తకాల అంగడి ఆయన రోజుకు ఒక సమస్య తెస్తాడు. సాయి మాస్టర్ నిలయం తాత రోజుకు 5 లేక 6 సమస్యలు తెస్తాడు. వీటన్నిటిని తప్పించమని ప్రార్థించాలా? No. ఈ బాధలన్నీ తట్టుకుంటేనే నా మురికి వదులుతుంది. ఋణానుబంధాలు, వాగ్దానాలు తీరాలి కదా. మనకు ఆరోగ్యము, అన్నం పెట్టారు. ఇంకేమి కావాలి. తక్కిన విషయాలన్ని ఆటలో భాగాలే. ఆట ఆడడం నేర్చుకోవాలి.

శ్రీ స్వామివారి కృపా సదా మీకు ఉండాలని ప్రార్ధన

పెసల సుబ్బరామయ్య

********* సద్గురు దేవా శరణం శరణం *********

## లక్ష్మి గారికి : ఇహ పరాలకూ సద్గురు సేవ

గొలగమూడి


పూజ్యులైన లక్ష్మి గారికి శ్రీ సాయీశుని దయవలన నూతన సంవత్సరములో మీకు సర్వశుభములు కలుగవలెనని ప్రార్ధన. శ్రీ సాయి అని వ్రాశాను. శ్రీ మాష్టారు, శ్రీ వెంకయ్య స్వామి అని అనేకులు బాహ్య దృష్టికే గాని, అంతర్ దృష్టితో వారంతా ఒక్కటే కదా!


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అసలు మీకు అలాంటి నిస్పృహ కలగడానికి కారణమేమో బాగా మీరే యోచించండి, మీకే తెలుస్తుంది. నా స్వల్పమైన బుద్ధికి తెలుస్తుంది ఏమంటే, మీరీ జన్మలోనే ఏదో సాధించాలని తలచారు. గట్టిగా. అది సఫలీకృతం అయ్యేటట్లు లేదని మీ నిరాశ, నిస్పృహ. నా లాంటి రోగిష్టి వారికైనా ఉండవచ్చునేమో కానీ, మీకు నిస్పృహ రాకూడదు. వరుసగా 1వ నెల నుండి ఆయాసం, చలి విపరీతంగా ఉంది. ఇదే సమయంలో మిగిలిన ఇద్దరు పూజారులకు అనారోగ్యమై మంచం పట్టారు. నేను ఎందరు చెప్పినా వినకుండా రాత్రి 2 గంటలకు లేచి పోతున్నాను. ఆ కాలంలో మాత్రలు మింగే పోతున్నాను. కానీ 2వ తేది రాత్రి బాత్రూం లో నుండి ఇంట్లోకి రాలేకపోయాను. అంత తీవ్రమైన ఆయాసం. 2 గంటల 35 నిమిషాల వరకూ ఏమీ తగ్గలేదు. 1/2 మాత్ర బదులు 3 మాత్రలు మింగాను. ఇక లాభం లేదని మరొకరిని పంపాను పూజకి. ఇంతటి బాధలో కూడా సంతోషంగా ఉంది. ఎందుకు? నా ప్రారబ్ధాన్ని త్వరగా కడిగేస్తున్నారు, శ్రీ స్వామి అని. నెమ్మదిగా (స్లోగా) తీర్చే కంటే ఇది మంచిది కదా! నాకు అంతటి బాధలో కూడా నిరాశ, నిస్పృహ ఎందుకోగానీ కలుగలేదు. నేనొక మొద్దునో ఏమో తెలియదు.


నాకు తెలిసింది ఒక్కటే. జీవిత కళ తెలుసుకుని సంతోషంగా స్వామి ని స్మరిస్తూ జీవించి, ఆయన ఈ డ్రామా సీను నుండి వైదొలగమ్మన్న దాకా నవ్వుతూ, నవ్విస్తూ ఉండడమే. సాధన ఎలా చేయాలో ఏమిటో - సాధనంటే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఏమిటో తెలియని వాణ్ణి. ఆయనే తన పాదాల దగ్గరకు తోసారు. ఇక ఆయన ఇష్టం. నన్ను జీవిత పరంపరలలో పడతోస్తాడూ, తోయనీ - నా మనసు వారి యందు లగ్నమై ఉంటే ఏ శరీరమైనా బాధలేదు. జన్మరాహిత్యం చేయాలో (వద్దో) ఆయన నిర్ణయం – ఆది నాకు సంబంధించినది కాదు. ఇచ్చిన జన్మలో హాయిగా, సంతోషంగా జీవిస్తూ ఇతరులను సంతోషపెడుతుండడమే నా ధ్యేయం. అంతకంటే నాకేమీ తెలియదు. తెలుసుకోవాలనే బుద్ధీ లేదు.


02-01-2000 రాత్రి, అంతటి బాధలో నాకొక తీవ్రమైన నిర్ణయం స్థిరంగా హృదయగతమైంది. ఇంతటి బాధలో, ఈ ప్రపంచంలో ఎవరు మనలను ఆదుకోగలరు. ఒక్క శ్రీ స్వామి వారు మాత్రమే. గతంలో ఇంతకు ముందు 1 నెల రోజులు గా అన్నం, నిద్రలేని నాకు ఒక్క నిమిషంలో వారి సన్నిధి చేరగానే ఘాడంగా నిద్ర పట్టింది, 8 గంటల సేపు. తెల్లవారి అన్నీ సుష్టుగా తిన్నాను. అలా 15 రోజులు జరిగింది. ఆ తర్వాత 83 వ సంవత్సరంలో ఇదే తంతు జరిగింది. అనారోగ్యంతో మద్రాసు పోవాలని, ముందు శ్రీ స్వామి వారి సమాధికి నమస్కరించాలని బస్సు ఎక్కగానే నా బాధలు మటుమాయమయ్యాయి. మరి అలా ఆదుకున్న స్వామి ఇపుడు ఈ బాధలకు గురిచేశారు. మన మంచికే ప్రారబ్ధం కడిగేస్తున్నారని (బాధలోనూ) నవ్వుతున్నాను. మా వాళ్ళు నవ్వుతావు ఏమిటి? అంటుంది. ఆమె బాధ నాకు పిచ్చి కూడా వచ్చిందేమోనని ఆమె భయం. అలాంటిదేమీ లేదు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దుర్గాస్వామి

అందువలన పుస్తక పఠనం కూడా నిలిపేశాను. నిరంతరం హాయిగా నామస్మరణ ఒక్కటే చేస్తున్నాను. పుస్తకాలు చదివి నాకు చాలా తెలుసుననే సాత్వికాహంకారం నాలో పెరుగుతుంది. అందుకే శ్రీ స్వామి వారు నా మనసును అలా మళ్ళించారని భావించాను. పుస్తకాలు చదివి ఏమి తెలుసుకోవాలి?

"ధ్యానం, స్వధర్మో, నియమోయమశ్చ శతంచ శాస్త్రాణి సద్ వ్రతాని సర్వే మనో నిగ్రహ లక్షణాం తాహ:" అన్నారు.

కనుక ఇంకేమీ వద్దు. నిరంతర స్మరణే చేయాలని గట్టి నిశ్చయం కల్పించారు. ఇంతకూ చెప్పవచ్చేదేమిటంటే, అంతటి బాధలో కూడా నాకు నిస్పృహ కలగలేదు. ప్రారబ్ధం కడిగేస్తున్నారని ఆనందం మాత్రమే.


మీ లెటరులో ఇహ పరాలు చెడి అని వ్రాశారు. పరం సంగతి మనకు తెలియదు. ఇహంలో మీరేమీ పోగొట్టుకోలేదని నా భావన. రత్నాలంటి ఇద్దరు బిడ్డలు, అనుకూలమైన భర్త, ఆత్మీయులైన స్నేహితులు. మీ ద్వారా అనేకుల జీవితాల్లో ఆనందం విరుస్తుంది. ఇలాంటి మీకు నిస్పృహ ఎందుకు కలిగిందో తెలియడంలేదు? మనం సాయి నుంచి గానీ, సాధన ద్వారా గాని ఏమి కోరాలి? నాకు తెలిసింది తృప్తి, శాంతి. అవి మీకు సంపూర్ణంగా లభించాయని నేను తలచాను. కానీ మీరెందుకిలా వ్రాస్తున్నారో తెలియడం లేదు. ఎప్పుడూ రోగంతో పోరాడే నేను అసంతృప్తిగా, అశాంతిగా ఉండవచ్చుగానీ మీరెందుకిలా వ్రాస్తున్నారో ఆశ్చర్యంగా ఉంది? సాయిని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

ఆశ్రయించాక ఇక చింతకు తావే లేదు. ఆయన తనకివ్వబడిన ప్రతి పైసాను భగవంతునకు ఒప్పచెప్పి తీరాలని ప్రతిజ్ఞ చేశారు. మరి మనలను గమ్యం చేర్చరా? వారి చేతులలో పడడమే మన అదృష్టం. ఇక మనం వారి చేతులలో నుండి తప్పుకోనే తప్పుకోలేము. "నా జీవితం" అని వ్రాశారు. మనకు ఒక జీవితం అంటూ వేరే లేదు. అంతా ఆయనదే. అంతా ఆయనే అయితే ఇక మనము అనేది ఏముంది. మీ జీవితాన్ని ఆయన ఎప్పుడో కబళించారు. "ఇక సంపూర్ణ శరణాగతి తో మీరాయన సంకల్పానికి దాసులుకాక తప్పదు". అట్టి సంపూర్ణ శరణాగతికి ప్రథమ గుర్తు తృప్తి, శాంతి. అవి మీకు విస్తారంగా ఉన్నా, మీరేదో వ్రాసారు ఎందుకు? నా పెన్ను కదిలించాలని మాత్రమే.

నిత్య సత్సంగాలు చేయనిదే మనం గమ్యం చేరలేము. పదిమందిలో తిరిగితేనే మనం చక్కని మార్గంలో ఉండగలమంటారు శ్రీ మాష్టారు. తప్పని సరిగా శ్రీ మాష్టారి ఆదేశము, కోరిక అని సంతోషంగా వారి కోరిక తీరుస్తున్నామనే తృప్తిగా సత్సంగాలు మనమంతా చేస్తుంటే మనం వారికి శరణాగతి చెందినట్లు అవుతుంది.


స్వధర్మ పాలన ఎట్లాగా? మనం ఆఫీసులో ఉన్నా, ఇంట్లో ఉన్నా, వ్యాపారంలో ఉన్నా, చేతి వృత్తులలో ఉన్నా మనకిచ్చిన పని క్షుణ్ణంగా, సక్రమంగా నెరవేర్చడమే కదా! ఆశావ్యామోహాలను దరికి రానీయకుండా,


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

మన ధర్మం ప్రకారం మనం నెరవేర్చడమే దైవారాధన. పండరీబాయి పిడకలేరలేదా? సక్కుబాయి (ఇంటి పనులు చేయ లేదా)....?

త్వమేవ మాతాచ, పితాత్వమేవ అన్న శ్లోకంలో చెప్పబడ్డదాన్ని ఆచరించడమే. ఇంట్లో అందరి రూపాలలో ఆయనే ఉన్నారు. వాళ్ళందరి ఎడల మన ధర్మం మనమాచరించాలి. ఇంట్లో ముసలి వారుంటే మీ చావు మీరు చావండి, నేను దేవాలయానికి పోతానంటే ఎలాగండీ - సాయి అంగీకరిస్తారా! కుక్క, పిల్లి ని నేనే నని చెప్పిన సాయి, ఈ ముసలి వారిలో కూడా ఉండరా? ప్రతి ఒక్కటి దాని స్థానంలో అది గొప్పదే అంటారు. Each is great in its own place. ఎప్పుడు అది, అలా (గొప్పది) అవుతుంది? దాని స్థానంలో అది తన పని సక్రమంగా నిర్వర్తించినప్పుడు, అది దాని స్థానంలో గొప్పదే.

ఒక నట్టు మనం బిగించిన చోట దాని త్రెడ్ పోయి ఊగులాడుతూ తన స్థానంలో ఉంటే సరిపోతుందా, ఆ నట్టు అక్కడ తాను చేయవలసిన పని చేయాలి కదా! అదే స్వధర్మ పాలన. మిగతా విషయాలు ఎవరికి వారు సాయి నడిగితే చెపుతారు.


ఏ పని చేస్తున్నా మన మనసులో అన్యచింతలు ప్రవేశించకుండా మానసిక నామస్మరణ చేయడం మీద మనసు నిలపడమే సాధన. కూరగాయలకని పోతున్నాము. దోవంతా నామస్మరణ చేస్తున్నామా? మందిరానికి వస్తూ పోతూ ఉన్నాము, ఏమారకుండా నామస్మరణ జరుగుతుందా? ఇది అన్ని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

వేళలా చూసుకోవడమే సాధన. అలా (నామం) జరగకుండా ఆలోచనల వైపు ఎందుకు పోతుంది? రాగము, ద్వేషము, అసూయాది భావాలే కారణాలు. వాటిని వివేక విచారాలతో నిర్మూలించు కోవడమే సాధన. దీనినే మిలారేపాగారు సులువెరిగి సాధన చేయమంటారు.


ఈ ప్రపంచంలో సాయి తప్ప మిగిలినవేవీ (కీర్తి, ధనం) (ఎవరూ) మనలను కష్టాలలో ఆదుకోలేరు అనేది గట్టిగా హృదయగతం కావాలి. ఎవరినుండైనా మనకు సహాయ మందితే దానికి మూలకారణం "సాయి అనే చైతన్య శక్తి" మాత్రమే. మనం ఆ సహాయమందించిన మనిషిలోని సాయి చైతన్యానికి కృతజ్ఞులమై ఉండడమే. మనం ఆ మనిషినే కారణంగా గుర్తిస్తాము, కానీ సాయిని మరచిపోతాము. అలా మరచిపోకుండా ఉండడమే సాధన. 01-01-1995 శ్రీ మాష్టారు పత్రికలో వ్రాసింది... అక్షరాల పై పేరాగ్రాఫులో నేను వ్రాసిన దాని భావమే. సాధకుని హృదయంలో మొదట జరుగవలసినది సంస్కరణ అన్నారు. సంస్కరణ అంటే మార్పుగదా! మనకు తారసపడ్డ వ్యక్తి కాకుండా ఆ వ్యక్తిని నడిపించే సాయి చైతన్యం మీద మనసు కేంద్రీకరించడం. ఇది ఉన్నపళంగా అబ్బదు. నిరంతరం నామస్మరణ చేస్తూ ఎవరి మనసును వారు అనుక్షణం చెక్ చేసుకుంటూ, కాస్త మనసు తన ఆలోచనా ప్రవంతి అనే వేగాన్ని తగ్గించుకుంటే తప్ప అందరిలో ఉన్న చైతన్యం వైపు దృష్టి నిలువదు. అన్నం తినినంత సేపు స్మరణ చేయలేని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

మనసులకు అంతటా ఉన్న చైతన్యం మీద మనసు నిలపటం ఎలా సాధ్యం అవుతుంది?

మనం చేయడమంటూ ఏమీ లేదు. మొదట కాస్త మనసు యొక్క తీవ్ర వేగాన్ని నిగ్రహిస్తే, ఆ తర్వాత అంతా సాయియే సమకూరుస్తారు. సంఖ్యా పరమయిన పారాయణలు కాకుండా పరాయణత చెంది చేసే పారాయణ, ప్రతి నిమిషం నామస్మరణ, పారాయణ చేశాక తర్కించుకొని ఈ లీల ఎందుకు చేశారు అని నోట్సు వ్రాసుకోవడం చేస్తుంటే సర్వం సమకూరుతుంది.

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## సార్ సత్సంగం

### To dos for getting Trupti and Shanti

**11:46**


ఈ సత్సంగమంతా చేసిన తర్వాత ఆయన గురుసేవ అంటాడు -ఏ జీవికి సేవ చేసినా ఆయనకే చెందుతుంది.ఆయనకే చేస్తున్నాను అనే భావంతో చేయటం. గురువుకి చేస్తున్నాను సేవ అంటే సబ్బు పెట్టి రుద్దమని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

కాదు. సబ్బు పెట్టి రుద్దటమే సేవ? సబ్బు పెట్టి రుద్దటమే దర్గా స్వామి చేసేది కరెక్ట్ గా దర్గా స్వామి చేసేది అంత సులభంగా చేయడు. మనసులో ఏది ఉండదు ఏదైనా ఉంటే ఈ విధంగా చెప్పలేరు ఆయన. ఆడ ఆమె మనసులో ఉండేది ఇక్కడ ఎలా చెప్తాడు ఆయన? వెంకటగిరి గోపాలు అక్కడ ఈమె కూర్చున్నట్టు కూర్చున్నాడు. దర్గా స్వామి వాళ్ళ దగ్గర కూర్చున్నాడో ఇంకా దూరంగా కూర్చున్నాడో నాకు తెలియదు. సాయిబులు వచ్చి నవ్వుకుంటూ తమాషాగా మాట్లాడుకుంటున్నారు. అప్పటిదాకా బాగా తిట్టి అక్కడ దూరంగా కూర్చోబెట్టినాడు వెంకటగిరి గోపాల్ ని. ఇక్కడ ముస్లింలందరూ జాస్తిగా ఉన్నారు కాబట్టి ఆయన ఎంతో సరదాగా మాట్లాడుతున్నారు. వాళ్ల వల్ల ఏదన్నా కీడు వస్తుంది అని నేను హిందువుని కాబట్టి ఇక్కడ పడేసింది అని అనుకున్నాడు. ఈయన వెంటనే ఒరేయ్ నాకు ఎవరన్నా భయం లేదురో! అంటే ఎవరి మనసులో ఏది పాకుతున్నా కానీ ఆయనకు తెలిసిపోతున్నది. అట్లా తెలిసేటటువంటి స్థితి ఎప్పుడు వస్తుంది అంటే ఆయనకు ఈ అటాచ్మెంట్స్, ఈ గొడవలు గురువుకు సేవ చేయమంటే ఆయన చేసినట్లు మనం చేయలేము.


ఒకప్పుడు దమ్మపేట మోహన్ రాసి ఇచ్చినాడు. అప్పుడు ఒకసారి అతను ఇల్ హెల్త్ అయ్యి అలా అయినాడు. అతనికి స్వప్నంలో దర్గాస్వామి “నేను నడవలేను, నువ్వు నన్ను ఎత్తుకొని అక్కడికి తీసుకువెళ్ళు అని చెప్పి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

చెప్పారు మోహన్ ఎత్తుకొని తీసుకెళ్లిన తర్వాత అక్కడ గుడ్డ తీసుకొని శుభ్రం చేసుకుంటున్నారు. అక్కడి నుంచి ఆయన నడిచి రాలేకున్నాడు". ఆయన చేస్తున్నాడు సేవ అంటే అంత శ్రద్ధ, భక్తి మనకి ఏడవదు ఆయనకి అట్లాంటి అనుభవాలు ఇచ్చినాడు. అట్లాంటి అనుభవాలు కలిగిన తర్వాత గురువుగారే నా ద్వారా చేస్తున్నాడు అనే భావన తీవ్రంగా కలిగి ఆయన సేవ చేస్తున్నారు.

వేణు గారు: అట్లా చేయాలంటే మనసు నిర్మలంగా ఉండాలి కదా సార్

సార్: చేయాలంటే కాదు చేస్తే మనసు నిలుస్తుంది మనస్సు నిలిస్తే చేయటం కాదు.

వేణు గారు : ఇయాలన్నా మనసు నిలవాలి కదా సార్

సార్: ముందు మనసు నిలుపుకోవటం కాదు ముందు చేయాలా చేస్తూ మనసు నిలిపేప్రయత్నం చేస్తుండాలా !

వేణు గారు: అక్కడ చేసే దానికి ముందు ఒక పోవట్లేదు సార్

సార్ : ఏమి? పోతున్నాము కదా మనము

వేణు గారు: పోతే చేస్తాము కదా సార్

సార్: చేస్తే మనస్సు పోకుండా చేయమే! చేస్తాము. నేను కూడా చేసుండలా మొన్నటిదాకా వెంకయ్య స్వామికి రుద్ది.


వేణు గారు : మనస్సు పాటికి మనస్సు పోతుంటుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సార్: మనస్సు పోతుంటుంది ఇక్కడ మాత్రం చేస్తుంటాము. రూపాయి రావలసిన చోట పైసా వస్తూంటుంది. పైసా వస్తే పర్వాల శిక్షలు వేస్తే! ఇంకేమౌతుంది?

వేణు గారు: మైనస్ అయిపోద్ది!

సార్: మన అకౌంట్ అంతా మైనస్ లు చేరిపోయి ఉంటాయి.

వేణు గారు: మైనస్ ఆలోచనలు వస్తే మైనస్ లు అయిపోతాయి.

సార్: అంతే !

(సశేషం)

## మహాత్ముల వాక్యాలు


- **కొద్దిలో చెప్పాలంటే ఏఏ మహత్తర గుణ, సామర్థ్యాలను కావాలని కోరినా అందుకు యత్నించలేమో వాటిని గూర్చి ఎంతో తీశగా, గాఢంగా చింతన చేయడంలో మనలను మనం మరవాలి. మరుజన్మలలో తప్పక అవి గలుగుతాయి. ఎంత తీవ్రంగా చేస్తే అంత త్వరలో - చివరకు ఈ జన్మలోకూడా కలుగగలవు.**
- **ఒక్కొక్కప్పుడు పవిత్ర గంగాతీరాన మణ్ణిచెట్టు క్రింద ఆశ్రమంలో నారబట్టలతో, ధునితో తన్మయ ధ్యానావస్థలో కాలగతి తెలియని శాంతిలో మానసికంగా జీవించాలి.**
- **మరొకప్పుడు నాయిట్లు, కుటుంబము అన్న భావాన్ని విడచి అవధూతగా ఆసేతు హిమాచల పర్యంతం మహారణ్య, గుహ, తీర్థ స్థానాలలో మజిలీ చేస్తూ తిరిగే వానిలా మనను మనం భావించాలి. damn ఒకప్పుడట్టి పర్యటనలో సాయివంటి గురువు తారసిల్లగా సాయి తన గురువును సేవించినట్లు సేవిస్తూండాలి మానసికంగా.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


- హిమాలయ గుహలలో "మిలారేపా"లా మానసికంగా జీవించాలి: "శ్రీ గజానన్" లాగ ఆహార జలపానాదులలో శుద్ధాశుద్ధ భేదాన్ని విడిచి పరబ్రహ్మలో లీనమయ్యే రోజు గురించి కలలుగనాలి చాలాసేపు.
- వశిష్ఠ, దత్తాత్రేయ, రమణ, శుకాదుల సన్నిధిలో దీర్ఘకాలం మానసికంగా వుండాలి.
- పురాణాదుల పఠనలలో గల మహిమ యిదే. ఇవి సత్త్వాన్ని పెంచుతాయి. ఇలాకాక లౌకిక విషయక చింతలు తమస్సును పెంచుతాయి.
- కాలగతిలో ధ్యాసను జోడించి జరపాలి. విధిగా త్రికాలాలలోనూ మూడు రకాల సాధనలు క్రమబద్ధంగా చేయాలి.
- బ్రాహ్మి ముహూర్తంలో లేచి, నదీ స్నానం చేసి తెల్లవారే దాకా ధ్యాన సమాధిలో నిద్రమత్తు లేక చేస్తున్నట్లు, తర్వాత త్రికాలాలూ మూడు రకాల సాధనలు చేయడంలో రోజులో ఏమరుపాటు, విసుగు, అలసట తెలియని రీతిన సాధన చేయగల సత్య మూర్తులుగా మనలను భావించుకొని మానసికంగా అలా చేయాలి. అలా చేయడానికి కావలసిన శారీరక, మానసిక ధార్ఢ్యం కలవారుగా మనలను మనం భావన చేయాలి.
- స్త్రీలూ అలాగే అనసూయ, మైత్రేయి మొదలైన ఋషిపత్నులు, పతివ్రతలను, వారి తపోధర్మ పటిమను ధ్యానించి, వారిని ప్రార్థించి వారి ఆశ్రమాలలో మానసికంగా నివసించి మనువులోని స్త్రీ ధర్మాలనూ వారినుంచి విని, వారి ఆశీస్సులను, ప్రసాదాన్ని పొందినట్లు భావించవచ్చు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**